హితబోధ



# సండే స్కూల్ పాఠాలు

శ్రీమతి ఫ్రాన్సిస్ ఫాంటెన్



# కాపీరైట్

**హితబోధ సండే స్కూల్ పాఠాలు:**
**రచయిత**: శ్రీమతి ఫ్రాన్సిస్ ఫౌంటెన్
**అనువాదం**: శ్రీమతి జి. విజయ లక్ష్మి
**కాపీ టైపిస్ట్**: శ్రీ వై. దివాకర్ రెడ్డి

**యాక్టివిటీ**: శ్రీమతి రూత్ ఫౌంటెన్ (UK)
**అనుసరించి చేసినవారు**: శ్రీమతి వై. మెర్సీ దీప్తి (ఇండియా)

**కవర్ డిజైన్ & యాక్టివిటీ ఎడిటింగ్**: గ్రేస్ డిజైన్ స్టూడియో, హైదరాబాద్.
(వెబ్‌సైట్: www.itsgdstudio.com)

కాపీరైట్ నోటీసు:

* వాణిజ్య ప్రయోజనాల కోసం ముందుగా పబ్లిషర్ దగ్గర నుండి వ్రాతపూర్వక అనుమతి లేకుండా ఈ ప్రచురణ లోని ఏ భాగం కూడా, ఎటువంటి రూపంలో అంటే – ఫోటో కాపీ, రికార్డింగ్, ఎలక్ట్రానిక్ మరియు ఏ ఇతర పద్ధతుల ద్వారా తిరిగి ప్రచురించడం గాని, పంపిణీ చేయడం గాని, ప్రసారం చేయడం గాని చేయకూడదు.

* వాణిజ్యేతర ప్రయోజనాల కోసం, ఈ ప్రచురణలో ఉన్న మెటీరియల్ ని ఎలాంటి మార్పులు చేయకుండా ఉచితంగా పంపిణీ చేయవచ్చు.

హితబోధ ( hithabodha.com ), భారతదేశం ద్వారా ప్రచురించబడింది.
©Mayflower Christian Bookshop వారి అనుమతితో,
స్ప్రింగ్ రోడ్ ఎవాంజెలికల్ చర్చి,
సౌతాంప్టన్, UK.
అన్ని హక్కులు ప్రత్యేకించబడ్డాయి.

# ఉపాధ్యాయులకు ఉపదేశము

సండే స్కూల్ విద్యార్థులకు బోధిస్తున్న ఒక టీచర్ ద్వారా ఈ బైబిల్ పాఠాలు వ్రాయబడ్డాయి. టీచర్లు ఎవరి పద్ధతిలో వారు బోధించినప్పటికి, ఇవి వారి సిద్ధపాటులో ఎంతగానో సహాయపడాలి అని మా ప్రార్థన.

**పాఠ్య భాగము వివరణ యొక్క లక్ష్యం:**

* బైబిల్ లో వ్రాయబడిన భాగాలను వివరముగా తెలియజేస్తూ, వాటికి ఇతర వాక్యభాగాలతో గల సంబంధమును తెలుపుట.
* పిల్లల మధ్య పరిచర్య చేయనివారు కూడా సులభమైన రీతిలో బోధించుటకు సహాయపడుట.
* చిన్న పిల్లలకు బైబిల్ లోని ప్రదేశాలు, పరిస్థితులు, వ్యక్తుల గురించిన పూర్తి సమాచారాన్ని బోధించుట. కానీ బైబిల్ లో లేని విషయాలను ఇది ఖచ్చితమైనవి అని ఎంత మాత్రము బోధించ కూడదు. అటువంటి సమయాలలో " బహుశా, కాబోలు ,ఊహించ వచ్చు, ఉండవచ్చు అను కొనవచ్చు" అనే పదాలను వాడాలి. ఉదాహరణ: గొర్రెల కాపరి ఎంతో సంతోషంగా పాటలు పాడుతూ గొర్రెలను మేపుతూ ఉండవచ్చు.
* ప్రతి పాఠం యొక్క ఉద్దేశము,లక్ష్యం, ముఖ్యాంశములను గురించి వివరించడం మంచిది.

**పాఠములను బోధించుటకు సిద్ధపాటు:**

* మీరు చెప్పబోయే పాఠ్య భాగము ముందుగా మీ హృదయాలకు ఆశీర్వాదకరంగా ఉండునట్లు ప్రార్థించండి. వారము మొదటి రోజు నుండే మీరు సిద్ధపడితే బాగుంటుంది అని సూచన.
* సూచించబడిన బైబిల్ భాగాలను, వచనాలను తప్పకుండా చదవండి. పాఠంలోని ప్రధానమైన విషయాలు, ముఖ్య సందేశముల మీద ఎక్కువ దృష్టి ఉంచండి.
* మీరు సిద్ధపడుతున్న సమయములో క్రింది విషయాలు గుర్తుంచుకోవడం మంచిది.
  - పిల్లల వయస్సు
  - బైబిల్ పట్ల వారికి ఉన్న జ్ఞానం
  - క్రైస్తవ సిద్ధాంతాల పట్ల వారికి ఉన్న అవగాహన
* పాఠ్యభాగము లను ఎక్కువ సార్లు చదవడం వలన క్లాసులో మీ నోట్స్ పిల్లల ముందు చూడవలసిన అవసరం ఉండదు
* పిల్లలు శ్రద్ధగా, ఆసక్తిగా వినడానికి కొన్ని బొమ్మలు పెయింటింగ్స్ వాడితే మంచిది.

**పాఠములను బోధించు విధానము:**

* సండే స్కూల్ కు వారి బైబిల్ ను తెచ్చుకొన వలసినదిగా పిల్లలను ప్రోత్సహించండి. వారి ముందు మీ బైబిల్ తెరచి ఉంచడం మంచిది. పిల్లల వయస్సు ఆధారంగా ఒకటి లేదా రెండు వచనాలు మాత్రం చదివించండి.
* పిల్లలు అర్థం చేసుకునే శక్తిని అనుసరించి స్పష్టంగా, వివరంగా, సులభంగా బోధించండి. ఎక్కువ సమయం పిల్లలకు ఏకాగ్రత ఉండదు అని గుర్తుంచుకోండి.
* ముందు పాఠాలలో నేర్చుకున్న విషయాలను తిరిగి గుర్తు చేయడం మంచిది.
* క్రైస్తవ విశ్వాసానికి పునాది వంటి సత్యాలను వారికి మరల మరల గుర్తు చేయండి.
  - ఉదాహరణ: బైబిల్ సత్యమైనది
  - యేసుప్రభువు నిజమైన దేవుడు

- మిమ్మల్ని ప్రశ్నలు అడగడం ద్వారా వారికి ఉన్న సందేహాలు అనుమానాలు
- పోగొట్టుకోవడానికి ప్రోత్సహించండి.

* పిల్లలకు ఉన్న భయాలు, ఆందోళనలు, సమస్యలు మీతో భయం లేకుండా చెప్పగలిగిన స్వేచ్ఛ వారికి కలిగించండి. వారి పట్ల ప్రేమను శ్రద్ధ కనపరచండి.

* ప్రార్థనతో మీ క్లాస్ ను ముగించండి.

# విషయాలు

1. Series 1: సృష్టి నుండి బాబెలు - పరిచయం . . . . . . . . . . . . . . . . . . . . . 1
2. ఆదాము - హవ్వ . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . 2

## అధ్యాయము 1: Series 1: సృష్టి నుండి బాబెలు - పరిచయం

ఈ పాఠ్య భాగములు అత్యంత ప్రధానమైనవి. ఎందుకంటే సృష్టికి సంబంధించిన సత్యాలు వీటిలో వివరించబడ్డాయి. పరిణామ సిద్ధాంతం గురించి ఎంతో స్వేచ్చగా స్కూల్ లో విద్యార్థులకు బోధిస్తున్న ఈ దినాలలో సత్యాన్ని వారికి సరిగా వివరించుటకు ఇది చక్కని అవకాశం. దేవుని సత్యాలు వారి హృదయాలలో నాటబడునట్లు ప్రార్థించవలసిన అవసరత ఎంతో ఉంది. ఆదికాండములో మొదటి 11 అధ్యాయముల నుండి ప్రస్తుత పాఠ్య భాగములు తీసుకొనబడినవి. మీకు చక్కగా అర్థం కావడానికి ముందుగా ఈ అధ్యాయాలు చదువుకుంటే మంచిది.

* దేవుడు ఎవరు? – ఆయన గొప్ప సృష్టికర్త. ఆయన శక్తిమంతుడు, జ్ఞానవంతుడు, ప్రేమామయుడు, దయ కలిగిన వాడు, సృష్టికి అవసరమైన వాటన్నింటిని సమకూర్చే వాడు (1–4 పాఠాలు).

* మానవుడు ఎలాంటివాడు? – మానవుడు అవిధేయత,చెడుతనము, అపనమ్మకముతో నిండి తనకు ఇష్టమైన త్రోవలో నడిచేవాడు, పరిశుద్ధుడైన దేవుని న్యాయవిధులు కంటె, సాతాను యొక్క చెడు ఆలోచనలు అనుసరించేవాడు (5–7,9–10 పాఠాలు).

* పాపక్షమాపణకై దేవుని మార్గము – ఆదాము హవ్వల ద్వారా లోకములో పాపము ప్రవేశించింది, కాని దేవుడు తన కృపను బట్టి రక్తము ద్వారా పాపుల రక్షణకై మార్గాన్ని ఏర్పరిచాడు. యుక్త కాలమున దేవుని గొర్రెపిల్లగా లోకరక్షకుని గా ప్రభువైన యేసు ఈ భూమి మీదకు వచ్చి సాతాను అధికారాన్ని నాశనం చేశాడు. (6–7 పాఠాలు).

* దేవుని మార్గమును తృణీకరిస్తున్న మానవుడు – దేవుని హెచ్చరికలను దయను, సహనాన్ని మానవులు తిరస్కరిస్తూనే ఉన్నారు. జలప్రళయము తరువాత కూడా కయీను, నోవహు దినములలో వలె వారికి ఇష్టమైన చెడు త్రోవలో మానవులు నడుచుట 12వ అధ్యాయములో స్పష్టంగా చూడవచ్చు. అందువలన వారికి శిక్ష తప్పలేదు.

బైబిల్ మొత్తం అర్థం చేసుకోవడానికి ఈ అధ్యాయాలు పునాది వంటివి. ఆదికాండమును కొన్నిసార్లు “ఆదికాండము సువార్త” అని అంటారు. మానవ పతనము తరువాత దేవుడు ఏర్పరచిన రక్షణ మార్గమును మనము ఈ అధ్యాయాలలో స్పష్టంగా చూడగలము (హెబ్రీ 9:22).

# అధ్యాయము 2: ఆదాము - హవ్వ

ఆదికాండము 2:16-17;3:1-10

**ఉద్దేశము/లక్ష్యము**: పాపము మొదట ఈ లోకములోనికి ఎలా ప్రవేశించింది చూపుట. సాతాను ఇప్పటికి కూడా అబద్ధాలు చెప్తూ మనుష్యులు దేవునిమాట వినకుండా చేస్తున్నాడు అని తెలుపుట.

**ముఖ్యాంశము**: రోబో (మరమనిషి) అంటే ఏమిటి? అవి స్వంతముగా ఏ పనులు చేయగలవు? ఏమీ చేయలేవు కదా! మనము బటన్ నొక్కుతుంటే మనము చెప్పిన పనులు అవి చేస్తాయి. మనుష్యులు రోబో వంటివారు కాదు. మనము స్వంతముగా ఆలోచించి నిర్ణయాలు తీసు కొనగలము. మనము చేయవలసిన పనులను గురించి ఇతరులు చెప్తే మనకు నచ్చదు. దేవుడు ఆదాము హవ్వలకు ఆలోచించే శక్తిని ఇచ్చాడు. వారు తమకు ఇష్టమైన పనులు చేయడానికి స్వాతంత్రాన్ని ఇచ్చాడు. తమను సృజించి, అవసరమైన వాటినన్నింటిని సమకూర్చిన దేవుని వారు ఎంతో సంతోషంగా ప్రేమించి, విధేయత చూపుతూ ఉన్నారు, కాని అప్పుడే ఒక విచారకరమైన సంఘటన జరిగింది.

**దేవుడు ఆదాము హవ్వలకు ఇచ్చిన ఒకే ఒక ఆజ్ఞ**: మనకు ఇంటిలో, స్కూల్ లో కొన్ని నిబంధనలు ఉంటాయి. మీ నాన్నగారు బైక్ తీసుకుని బయటకు వెళ్ళవద్దు అని చెప్తారు. మీరు మాట వినకుండా బయటకు వెళ్తే, మీ నాన్నకు కోపం వచ్చి మిమ్మల్ని తిట్టవచ్చు లేదా కొట్టవచ్చు. మీ నాన్నకు మీరు అవిధేయత చూపారు. స్కూల్ కి టైమ్ కి రావాలి అని స్కూల్ లో నిబంధన ఉంటుంది. ఆలస్యంగా వెళ్తే నిబంధన మీరినందుకు శిక్ష ఉంటుంది. ఇలా మనకు ఎన్నెన్నో నిబంధనలు ఉంటాయి, కాని దేవుడు ఆదాము హవ్వలకు ఒకే ఒక ఆజ్ఞను ఇచ్చాడు.

ఏదెను తోట మధ్యలో ఉన్న ఒక వృక్షపు పండ్లు తినకూడదు అని దేవుడు ఆజ్ఞాపించాడు. అది మంచి చెడ్డల తెలివినిచ్చు వృక్షము. అది ఎంతో కష్టమైన ఆజ్ఞ కాదు కదా! దేవుడు కఠినమైన వాడు కాదు. వారు ఆ తోటలోని మిగిలిన వృక్షపు పండ్లు నిరభ్యంతరంగా తినవచ్చు. దేవుడు ఆ ఒక్క పండు గురించి ఆదాముతో – "నీవు వాటిని తినుదినమున నిశ్చయముగా చచ్చెదవు" అని చెప్పాడు (ఆదికాండము2:16,17). అంటే వెంటనే వారు శారీరకంగా మరణిస్తారు అని కాదు గాని వారు నిరంతరము జీవించే అవకాశం పోగొట్టుకుంటారు, వారు ఆత్మీయంగా మరణిస్తారు అని దేవుడు చెప్పాడు. ఆత్మవలననే మనుష్యులు దేవునితో సహవాసం చేస్తూ, సన్నిహితంగా ఉండగలరు. దేవుడు వారి మంచి కోసమే ఆదాము హవ్వలకు అటువంటి ఆజ్ఞను ఇచ్చాడు. వారు తన మాట వినకుండా ఆ వృక్షపు పండ్లను తింటే వారు చెడుతనము, పాపము గురించి తెలుసుకుంటారు అని దేవునికి తెలుసు. అప్పుడు వారికి ఎంతో దుఃఖము కలుగుతుంది! దేవుడు అలా ఎన్నడూ జరగకూడదు అని ఆశించాడు. వారు ఎల్లప్పుడూ సంతోషంగా, మంచివారుగా, పాపము లేని వారుగా ఉండాలి అని దేవుడు ఇష్టపడ్డాడు. కాని దేవుని విరోధి అయిన సాతాను ఏ విధముగా ఆదాము హవ్వలకు, దేవునికి మధ్య ఉన్న సహవాసాన్ని పాడుచేసాడో తెలుసుకుందాము. ఆదాము హవ్వల అవిధేయతను బట్టి దేవుడు వారిని శిక్షించవలసి వచ్చింది.

**అసలు సాతాను ఎవరు?**: ప్రపంచము సృష్టించబడక ముందే పరలోకములో దేవునితో కలిసి నివసించిన దేవదూతే సాతాను (యోబు 38:4–7). దేవదూతలు పరలోకములో ఎల్లప్పుడూ దేవుని గొప్పతనాన్ని, శక్తిని స్తుతించి కీర్తించేవారు. కాని వారిలోఒక దేవదూత గర్వముతో నిండి దేవునితో సమానముగా ఉండాలి అని ఆశపడ్డాడు (1 తిమోతి 3:6). దేవుని తో పాటు తనను కూడా మిగిలిన దేవదూతలు స్తుతించాలి అని తలంచాడు. పరలోకములో ఎటువంటి దుష్టత్వానికి స్థానం లేదు కనుక దేవుడు ఆ దేవదూతను, అతని అనుచరులను బయటకు త్రోసివేశాడు (ప్రకటన 12:9). అప్పటినుండి సాతాను దేవుని ద్వేషించుటకు మొదలుపెట్టాడు. దేవుడు సృష్టించిన అందమైన ప్రపంచాన్ని చూసి, దానిని కూడా పాడు చేయాలి అని సాతాను అనుకున్నాడు. ఆదాము హవ్వలను కూడా తనవలె చెడ్డవారిగా మార్చాలి అని తలంచాడు. దేవుని విరోధి అయిన సాతాను, ఆదాము హవ్వలు కూడా దేవుని ద్వేషించాలి అని కోరుకున్నాడు.

**సాతాను హవ్వ దగ్గరకు వచ్చుట**: సాతాను ఒకరోజు అందమైన ఏదెను తోట లోనికి వెళ్ళి హవ్వతో మాట్లాడాలి అనుకున్నాడు. సాతాను సర్పము (పాము) రూపంలోవెళ్లి హవ్వతో మాట్లాడడానికి నిశ్చయించుకున్నాడు. సాతాను

చాలా కుయుక్తిపరుడు. ఎన్నో చెడుకార్యాలు చేయగలడు. ఆ దినాలలో పాములు నిలబడగలిగేవి అని మనము ఊహించవచ్చు(3:14). ఆదికాండము 3:13 లో జరిగిన సంభాషణను గమనించండి. హవ్వ దేవునికి అవిధేయత చూపునట్లు చేశాడు. ఆ పండ్లు తినినప్పటికి చనిపోరు అని నమ్మించాడు. వారు ఆ పండ్లు తింటే జ్ఞానము పొందుతారుఅని చెప్పాడు. అవి తింటే వారి కన్నులు తెరువబడి మంచి చెడ్డలను ఎరిగిన వారై దేవునివలె ఉంటారు అని చెప్పాడు(5 వ). ఇది ఘోరమైన అబద్ధము. ఆ వృక్ష ఫలాలు తింటే నిశ్చయముగా చనిపోతారు అని దేవుడు వారికి ఎంతో స్పష్టంగా ముందే చెప్పాడు. ఎన్నో మంచి విషయాలను దేవుడు వారికి ఇవ్వకుండా ఆపుతున్నాడు అనే ఆలోచన హవ్వకు సాతాను కలిగించాడు. ఎంత మోసం! హవ్వ సాతాను మోసానికి లోబడిపోయింది, సాతాను మాట నమ్మింది (2 కొరింథి.11:3). అంతకు ముందు చేయని పని సాతానుతో మాట్లాడిన తరువాత, చేస్తే బాగుంటుంది అనిపించింది. తినడానికి ఎన్నోరకాల పండ్లు అక్కడ ఉన్నప్పటికి, సాతాను మాటలు విని దేవుడు తినవద్దని ఆజ్ఞాపించిన వాటిని తినడానికి నిర్ణయించుకుంది. ఆహారమునకు ఎంతో మంచిగా కనిపిస్తున్న ఆ పండ్లను చూచింది. అవి ఎంతో రమ్యముగా కనిపిస్తున్నాయి. సాతాను మాటలకు లోబడి పండ్లు తిని వివేకము, జ్ఞానము సంపాదించుకుని దేవునివలె ఉండాలి అని హవ్వ అనుకుంది. దేవుని మాట వదిలివేసి సాతాను మాట వినడానికి హవ్వ నిర్ణయించుకుంది. ఆమె కొన్ని పండ్లను తీసుకొని తిని, కొన్ని తన భర్తకు కూడా ఇవ్వగా, ఆదాము కూడా వాటిని తిన్నాడు. అలా తినడం దేవుని ఆజ్ఞను అతిక్రమించడమే అని ఆదాముకు తెలుసు. అతడు తినకుండా మానివేసి ఉండవచ్చు, కాని ఆదాము కూడా దేవుని మాటకు విధేయత చూపలేదు. ఎంత భయంకరమైన పని చేసారు కదూ!

**ఆదాము హవ్వలు దేవునితో తమ సహవాసము కోల్పోవుట**: ఆ పండ్లు తినిన వెంటనే ఒక భయంకరమైన సంఘటన జరిగింది. దేవుని ఆజ్ఞను అతిక్రమించుట ద్వారా వారికి ఆత్మీయ మరణం సంభవించింది. ఆ విషయం దేవుడు ముందే వారికి చెప్పాడు (3:3). దేవుడు ఆదాము హవ్వలకు నిష్కళంకమైన ఆత్మలను అనుగ్రహించాడు. వారు దేవునితో, దేవుడు వారితో ప్రతిదినము సహవాసము కలిగి ఉండేవారు. అంతా ఎంతో అద్భుతంగా ఉండేది. అప్పటివరకు మంచివాటిని గురించి మాత్రమే వారికి తెలుసు. దేవునికి అవిధేయులైన వెంటనే చెడు గురించి వారికి తెలిసింది. వారు దేవునితో ఉన్న సన్నిహితమైన సంబంధాన్ని పోగొట్టుకున్నారు. ఆ రోజు సాయంత్రము దేవుడు వారితో మాట్లాడుటకు వచ్చినప్పుడు వారు సిగ్గుతో దాక్కున్నారు. దేవుని కలవడానికి వారు ఇష్టపడలేదు. భయముతో చెట్ల వెనుక దాక్కున్నారు. ఉద్దేశపూర్వకంగా తాము చూపిన అవిధేయత దేవునికి కోపం కలిగిస్తుంది అని వారికి తెలుసు. పరిపూర్ణుడు, పరిశుద్ధుడు అయిన దేవుడు పాపముతో, అవిధేయతతో నిండిన ఆదాము హవ్వలను సహించలేకపోయాడు. వారు ఇకమీదట దేవునికి స్నేహితులుగా ఉండలేరు. వారు దిగంబరులుగా ఉన్నందున సిగ్గుతో అంజూరపు ఆకులతో వస్త్రాలు చేసుకుని ధరించారు. వారి అవిధేయతను బట్టి దేవుడు వారిని ఏ విధముగా శిక్షించాడు అనేది వచ్చేవారం తెలుసుకుందాము.


**సందేశము**: సాతాను తాను చేయాలనుకున్నది చేసి దేవునికి, ఆదాము హవ్వలకు మధ్య ఉన్న సంబంధాన్ని పాడుచేసాడు. వారి పరిస్థితి ఎలా ఉందో ఊహించండి! ఆజ్ఞను అతిక్రమిస్తే ఆత్మీయంగా చనిపోతారు అని దేవుడు ముందుగా చెప్పినట్లుగానే వారికి జరిగింది. ఆదాము హవ్వలు పాపము చేసి పాపులుగా మారిపోయారు గనుక వారి సంతానము అంతా పాపులుగానే జన్మిస్తారు. ఈ లోకములోని వారందరూ ఆదాము హవ్వలవలె ఆత్మీయంగా మృతి పొందిన వారు గానే ఉన్నారు. చిన్నపిల్లలు కూడా అబద్ధాలు చెప్తూ, అల్లరి పనులు చేస్తూ, కోపంతో, అవిధేయులుగా ఉంటారు. వారు పాపముతో నిండిన హృదయాలతోనే జన్మిస్తారు గనుక అలా ప్రవర్తిస్తుంటారు.

**అన్వయింపు**: మనము చెడు పనులు చేయకుండా, నిజమైన క్రీస్తు విశ్వాసులముగా ప్రభువును మన హృదయమంతటితో ప్రేమించాలి అని బైబిలు బోధిస్తుంది. దేవుడు ఎంతో దయ కలిగినవాడు గనుక పాపక్షమాపణ కొరకు ఒక మార్గాన్ని ఆయన సిద్ధ పరిచాడు. ప్రభువైన యేసు మాత్రమే పాపములను తొలగించి మన ఆత్మలను తిరిగి జీవింప చేయగలడు. కాని దేవుడు అలా చేయటం సాతానుకు ఇష్టం లేదు. హవ్వను మోసపుచ్చినట్లుగానే సాతాను మనలను కూడా దేవునికి అవిధేయత చూపులాగున మోసపరచడానికి ప్రయత్నిస్తుంటాడు. మనము సాతానును చూడలేకపోయినా, ఎప్పుడూ మనకు దగ్గరలోనే ఉంటాడు(1 పేతురు 5: 8). సాతాను మన చెవిలో మెల్లగా – " బైబిల్ చదివితే ఏమి ఉపయోగము? టి.వి. లో ఎంత మంచి ప్రోగ్రామ్స్ వస్తుంటాయి. ఎందుకు ప్రతిరోజు రాత్రి ప్రార్ధన చేసుకుంటావు? అలసిపోయావు కదా పడుకుని నిద్రపో, సండే స్కూల్ కి ఎందుకు పోతున్నావు, స్కూల్ లో ఫుట్ బాల్ మ్యాచ్ జరుగుతుంది కదా!"


ఇలా ఎన్నో చెప్తుంటాడు.  మన జీవితాలలో దేవునికి మొదటి స్థానం ఇవ్వకుండా ఉండులాగున ఎన్నో విధాలుగా ప్రయత్నిస్తుంటాడు. మన మనస్సులను చెడు ఆలోచనలతో నింపి పాడు చేస్తుంటాడు. సాతాను మాటలు వినకుండా దేవునికి ఇష్టమైన జీవితాలను కలిగి ఉండుటకు శక్తిని ప్రసాదించమని ప్రభువుకు ప్రార్ధనచేయాలి.


**కంఠతవాక్యము**:  ఒక మనుష్యుని పాపము ద్వారా పాపమును, పాపము ద్వారా మరణమును లోకములోనికి ప్రవేశించెను (రోమా 5:12).


# ఆదాము - హవ్వ



# ఆదాము - హవ్వ







పైన ఉన్న పండ్లు రంగులు దిద్ది, కత్తిరించి, చెట్టుపై అతికించండి.

ఈ కింద ఉన్న పండును కత్తిరించి, ఆదాము చేతిలో అతికించండి.



# పదాలను వెతకండి

| | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|
| ఆ | భ | హృ | ద | య | ము | య | య | ఆ | శ |
| త | య | జీ | శ | య | భి | ఛ | ఆ | త | ఘ |
| శ | త | వ | ఆ | కూ | ర | గా | య | లు | ప |
| ఘ | వి | ము | త | ఏ | ఋ | ఢ | తో | భి | య |
| భ | త్త | ప | ఆ | ఢ | ప | ఏ | ట | ఘ | భి |
| శ | నా | ర | ఛ | ఏ | య | త | శ | శ | ప |
| ఏ | లు | భ | ఛ | వి | శ్రాం | తి | భి | ఋ | య |
| దె | ఆ | ర | భ | ఋ | ఏ | త | భి | శ | ఋ |
| ను | శ | ఛ | భ | ప | ఢ | ఋ | ఢ | ప | భ |
| ర | ఏ | ఏ | ఘ | ఏ | ప | భి | య | ఆ | ఛ |

మీకు ఇవ్వబడిన ఈ పదాలను పైన ఉన్నయాక్టివిటీలో గుర్తించండి.

1. విశ్రాంతి
2. కూరగాయలు
3. విత్తనాలు
4. జీవము
5. తోట
6. ఏదెను
7. హృదయము